సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శుక్రవారం 23 అక్టోబర్ 2026

వై నాట్ వన్స్ మోర్‌తో... క్లీన్ స్వీప్ చేద్దాం..!!

....స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లీన్ స్వీప్.

-- టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పని చేస్తాం. అభివృద్ధి చూసి ఓటు వేయండి

-- ఎంపీటీసీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్.... పిలుపునిచ్చిన....బిజెపి నేత పార్థసారధి రెడ్డి.




పెరిగిన కోడి కూత టైం..!!

.....మున్సిపల్ ఎన్నికల మొత్తం ప్రక్రియను నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్.

--;- ప్రచారానికి కలసివచ్చిన సమయం... అభ్యర్థులకు ఆనందం







అనంతపురం, అక్టోబర్ 23(సీమ వార్త):

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తాత్కాలికంగా బ్రేక్ వేసింది. ఈ నేపథ్యంలో కారణం ఏదైనా ఎన్నికల ప్రచారానికి సమయం దొరికిందని స్థానిక ఎన్నికలలో పోటీకి సిద్ధంగా జబ్బా అభ్యర్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వాస్తవానికి గతంలో ఉన్న ఆదేశాల మేరకు ఈనెల 28 న ఓటింగ్ జరిగేది.కాగా ఆ తేదీకి రెండురోజులు ముందుగా ఈనెల 26 కి ఎన్నికల ప్రచారం ముగిసేది. కేవలం ప్రచారానికి ఆరు రోజుల గడువు మాత్రమే ఉండగా ప్రతి ఓటరు ను ఇప్పై వీరు వేతనాలు అడిగే అవకాశం ఉండేది కాదు. కాగా రెండు రోజులుగా జరిగిన పరిణామాలు, సుప్రీం కిర్రు జోక్యం కొందరికి ఇబ్బందిగా అనిపించినా కొందరికి ఈ కాలం కలసి వచ్చింది. రాష్ట్రంలోని 100 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాలను ప్రకటించవద్దని అధికారులను ఆదేశించింది.

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఎస్ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అభ్యర్థుల జాబితాల ప్రకటనను నిలిపివేయాలని స్పష్టం చేసింది. తొలుత 19 ప్రాంతాల్లోనే ఆపాలని భావించినప్పటికి.. ఇప్పుడు మొత్తం 100 స్థానాల్లో నిలిపివేస్తున్నట్లు ఎస్ఈసీ ప్రకటించిన సంగతి విదితమే. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై తదుపరి నిర్ణయాన్ని రేపు వెల్లడిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై ఉత్కంఠ నెలకొంది. ఎస్ఈసీ రేపు తీసుకోబోయే నిర్ణయంపై రాజకీయ వర్గాలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉండగా ఎన్నికల కమిషన్ తిరిగి ఎన్నికలు నిర్వహించే తేదీని ఎపుడు నిర్ణయిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు .

కూటమి ఐక్యతే మన బలం..!!

....మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులందరూ ఐక్యంగా ముందుకు సాగాలి

....ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

....కూటమి ఐక్యతే మన బలం ప్రజల ఆదరణే మనకు ప్రేరణ.ప్రజాసేవే మన లక్ష్యం



గుంతకల్ అక్టోబర్ 22 సీమ వార్త

గుంతకల్లు మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి అభ్యర్థులతో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు తన క్యాంపు కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చైర్మన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ గారితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ,మన ముందున్నది కేవలం ఎన్నికలు మాత్రమే కాదు.. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత! మనం చేసే ప్రతి ప్రయత్నం, మాట్లాడే ప్రతి మాట, ప్రజలతో మెలిగే ప్రతి తీరు మనపై వారి నమ్మకాన్ని ప్రతిబింబించాలి. అందుకే ప్రతి అభ్యర్థి ప్రజల్లోకి వెళ్లాలి. ప్రజల సమస్యలను తెలుసుకోవాలి,వారి ఆశలు, ఆకాంక్షలను గౌరవించాలి అని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం -- సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండా తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను,గుంతకల్లు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు - మిగతా3లో

మా ప్రభుత్వంలో.... మా పార్టీ వారిపై దాడులా?.

.....పోలీసుల తీరుపై అసహనం.---

ఎమ్మెల్యే పరిటాల సునీత.

.... పరిటాల అనుచరుల

ఆందోళనలో... ఎమ్మెల్యే, టిడిపి జిల్లా

అధ్యక్షులు ఎమ్మెస్ రాజు.

చెన్నేకొత్తపల్లి అక్టోబర్ (సీమ వార్త):





మా ప్రభుత్వంలో మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పైనే పోలీసులు దాడులు చేయడం చాలా బాధాకరమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు గురువారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లోని ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల దరఖాస్తులు స్వీకరించారు. రెండవ రోజు కూడా నామినేషన్ల పర్వం కొనసాగింది .ఈ సందర్భంగా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.వైసిపి వారితో సన్నిహితంగా వుంటూ టిడిపి నాయకులు కార్యకర్తలు పై పోలీసులు కొట్టారని టీడీపీ వారు ఎమ్మెల్యే పరిటాల సునీత కు ఫోను ద్వారా తెలియజేశారు .దీంతో ఆమె టిడిపి కార్యాలయానికి చేరుకొని పోలీసుల తీరుపై అసహన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చెన్నె కొత్తపల్లికి చేరుకొని ఎన్నికల సమయంలో వైసీపీ పార్టీ వారితో పోలీసులు కుమ్మక్కై టీడీపీ వారిపై అన్యాయం గ డాడి చేసినట్లయితే అటువంటి వారిపై ఫిర్యాదు చేసీ. వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం టిడిపి కార్యకర్తలు నాయకులు అందరూ కలిసి నామినేషన్ జరుగుతున్న స్థలానికి చేరుకొని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ధర్మవరం డి.ఎస్.పి. జగన్నాథ్ రాజ్ కలుగజేసుకొని టిడిపి వారికి నచ్చ చెప్పడంతో శాంతింప చేశారు. మండలంలో ఈరోజు టిడిపి అభ్యర్థులు 19 మంది వైసీపీ అభ్యర్థులు 13 మంది స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు నామినేషన్లకు మొత్తం 34 మంది నామినేషన్ దరఖాస్తులు చేశారు ఉద్రిక్త వాతావరణం నెలకొన్నప్పటికీ పోలీసులు చాకచక్రంగా వ్యవహరించడంతో ఎటువంటి సంగతులు జరగకుండా జరిగింది



ఎన్నికల నిర్వహణలో నిబంధనల అమలుకు ప్రాధాన్యం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 22, (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల విధులను ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహించాలని అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, సమయపాలన, అప్రమత్తత పాటించాలని తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూల్‌లో గురువారం ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవోలు)కు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధివిధానాలు, సిబ్బంది బాధ్యతలు, పోలింగ్ సమయంలో పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అర్థం చేసుకుని, తమకు కేటాయించిన విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించేందుకు దోహదపడనున్నాయి.

ఎంపీపీ అభ్యర్థి నామినేషన్...

:-భారీ మెజారిటీతో గెలుస్తామని ధీమా...

:-దండు మమత ఈశ్వరప్రసాద్.



పెనుకొండ అక్టోబర్ 22సీమవార్త. పెనుకొండ టీడీపీ ఎంపీపీ అభ్యర్థి దండు మమత ఈశ్వరప్రసాద్ గురువారం నామినేషన్ వేశారు. పార్టీ శ్రేణులతో భారీగా వచ్చిన దండు మమత ఈశ్వర ప్రసాద్ నామినేషన్ కేంద్రానికి చేరుకొని నామినేషన్ పత్రాలను ఆర్వోకు దాకలు చేసారు. ఈ సందర్భంగా మమత ఈశ్వర ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ధ్యేయం అభివృద్ధి అని నేడు మంత్రి సవిత పెద్దఎత్తున నిధులు తెచ్చి పెనుకొండను అభివృద్ధి చేస్తోందని ఓటర్లు గమనించి తమ ఓటును టీడీపీకి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మండలం అభివృద్ధికి మంత్రి సవిత నేత్రుత్వంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతామన్నారు.

ఎంపీటీసీ ఎన్నికల బరిలో కూటమి నామినేషన్లు.. వైసీపీ ఇంకా దూరమే!



ప్రొద్దుటూరు, అక్టోబర్ 22, (సీమవార్త): ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల్లో ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. రెండో రోజు ముగిసే సమయానికి వైసీపీ తరఫున ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ప్రొద్దుటూరు మండలంలో మొత్తం 24 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, వాటిలో 12 స్థానాలకు కూటమి నాయకులు నామినేషన్లు సమర్పించారు. దీంతో ఆయా స్థానాల్లో ఎన్నికల పోటీకి కూటమి అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. మరోవైపు వైసీపీ అభ్యర్థుల నుంచి నామినేషన్లు దాఖలు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రెండు మండలాల్లోనూ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతుండగా, రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి ఎంతమంది అభ్యర్థులు బరిలోకి దిగుతారన్న దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

ఆటిజం కేంద్రానికి గదులు కేటాయించాలి




ప్రొద్దుటూరు, అక్టోబర్ 22, (సీమవార్త): దివ్యాంగుల అభివృద్ధికి సమాజంతో పాటు అధికారులు సహకరించి, ఆటిజం కేంద్రం ఏర్పాటుకు తగిన స్థలం లేదా గదులు కేటాయించాలని ఐఈ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య కోరారు. ప్రొద్దుటూరు మండలం హౌసింగ్ బోర్డు కాలనీలోని భవిత కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి దివ్యాంగులతో మాట్లాడారు. అనంతరం ఆటిజం కేంద్రం ఏర్పాటుకు అనువైన గదుల కోసం అనీబిసెంట్ ఉన్నత పాఠశాల ఎంఈఓలతో, ప్రధానోపాధ్యాయురాలు గీతతో చర్చించారు. వారి సూచన మేరకు ఐఈఆర్‌పీలు, ఎస్పీజీ క్యాంపస్ పాఠశాలను పరిశీలించారు. అయితే అక్కడ ఆటిజం కేంద్రం ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో రాజబాట వీధిలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ గదులు కేటాయించడం సాధ్యం కాదని ప్రధానోపాధ్యాయులు తెలపడంతో వెనుదిరిగారు. దివ్యాంగులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమని వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పెద్ద మనసుతో స్పందించి ఆటిజం కేంద్రం ఏర్పాటుకు స్థలం లేదా తగినన్ని గదులు కేటాయించాలని, తద్వారా దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

జోరందుకున్న పరిషత్ నామినేషన్లు,

కట్టుదిట్టమైనభద్రతతో ప్రశాంతంగా ముగిసిన రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియ,

రెండవ రోజు 29, నామినేషన్లు నమోదు,



తాడిమర్రి అక్టోబర్ 22 (సీమ వార్త) మండల పరిషత్ ఎన్నికల నామినేషన్ల పర్వం జోరు అందుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు వివిధ పార్టీల తరపున 29 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించారు. నామినేషన్లు ప్రారంభమైనమొదటిరోజు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులవల్లకేవలం ఇద్దరు అభ్యర్థులు మాత్రమే నామినేషన్లను దాఖలు చేశారు.రెండవ రోజు జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం వల్ల అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలు చెందకుండా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం ఒక్కరోజే కూటమి పార్టీల తరపున 15 మంది అభ్యర్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 13 మంది అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒకరు తమ నామినేషన్లను సమర్పించారు.కూటమి తరపున ఎంపీపీ రేసులో ఉన్న కూచి నాగవేణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీపీ రేసులో ఉన్న తాడిమరి లక్ష్మీదేవి, పిన్నదరి ఎంపీటీసీ స్థానం నుండి తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఎంపీపీ రేసులో ఉన్న ఇద్దరు అభ్యర్థులు ఒకే ఎంపీటీసీ స్థానం నుండి పోటీకి దిగడంతో పిన్నదది ఎంపీటీసీఎన్నిక రసవత్తరంగా మారనుంది.

ఎన్నికల విధులను స్వర్గవంతంగా నిర్వహించాలి



పులివెందుల అక్టోబర్ 22 (సీమ వార్త):ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని ఆర్డీవో చిన్నయ్య పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని అహోబిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పోలింగ్ అధికారులు, పోలింగ్ సహాయక అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణిని పాటిస్తూ, సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి అధికార యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావాలని ఆర్డీవో చిన్నయ్య కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తనూజ, మాస్టర్ ట్రైనర్లు నాగేంద్ర, పద్మనాభ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సూర్య చంద్రారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి మల్లేశు, అమీర్ భాష, సెల్వరాజ్, జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్రమ్మ, నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ అధికారులు, పోలింగ్ సహాయక అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి: రాచమల్లు డిమాండ్

ప్రొద్దుటూరు, అక్టోబర్ 22, (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్లకు అడ్డంకులు సృష్టించకుండా, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దొరసానిపల్లెలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, పోలీసులు కలిసి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సాక్ష్యాధారాలను పరిశీలించిన సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరులో మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల సందర్భంగా వైసీపీ అభ్యర్థులను అడ్డుకున్నారని ఆరోపించారు. పిట్టా భద్రమ్మ, పల్లా లక్ష్మీదేవి, ఫాతిమా, గుర్రం లావణ్య తదితరుల నుంచి నామినేషన్ పత్రాలను లాక్కున్నారని విమర్శించారు. ఎంపీటీసీ నామినేషన్ల సమయంలో తనను కూడా గృహ నిర్బంధంలో ఉంచారని తెలిపారు. అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసేలా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ప్రొద్దుటూరులో నంద్యాల వరదరాజులరెడ్డి కుటుంబ ఆధిపత్యం కొనసాగుతోందని రాచమల్లు విమర్శించారు. వైసీపీ అభ్యర్థులను పోటీకి దూరం చేసి ఏకగ్రీవాల పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. నియోజకవర్గంలోని 33 ఎంపీటీసీ స్థానాలకు వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారని, వారికి పార్టీ బీ-ఫారాలు అందజేసినట్లు వెల్లడించారు. నామినేషన్ల పరిశీలనలో అక్రమంగా తిరస్కరణలు జరిగే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు వేసి దౌర్జన్యాలకు తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ శ్రేణులు ప్రతిదాడులకు దిగకుండా ప్రజాస్వామ్య పద్ధతిలోనే పోరాడతాయని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరులో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

బొమ్మనహాల్‌లో జోరుగా ఎంపీటీసీ నామినేషన్లు

సాయంత్రానికి 47 నామినేషన్లు దాఖలు.. గోవిందవాడ-1 వద్ద స్వల్ప ఉద్రిక్తత







బొమ్మనహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. రెండో రోజు గురువారం సాయంత్రం వరకు మొత్తం 47 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. గోపాల్ నాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి భాస్కర్ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి కార్యాలయానికి చేరుకుని నామినేషన్లు సమర్పించారు.

గోవిందవాడ-1 వద్ద పోటాపోటీగా ర్యాలీలు

గోవిందవాడ-1 ఎంపీటీసీ స్థానానికి టీడీపీ, వైసీపీ అభ్యర్థులు తమ అనుచరులతో వేర్వేరుగా ఊరేగింపుగా నామినేషన్ కేంద్రానికి చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇరుపార్టీలకు చెందిన కార్యకర్తలు ఒకేసారి రావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. మొదట టీడీపీ అభ్యర్థి సోమనాథ్ గోవిందవాడ-1 ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వైసీపీ అభ్యర్థి శాంతిమూర్తికి తర్వాత పోలీసులు నామినేషన్ అనుమతిచ్చారు ఈ క్రమంలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు పోలీసు సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు.

పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు

సాయంత్రం వరకు దాఖలైన 47 నామినేషన్లలో టీడీపీ నుంచి 24, వైసీపీ నుంచి 20, జనసేన నుంచి 2, స్వతంత్ర అభ్యర్థిగా ఒక నామినేషన్ దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు

యశోదమ్మను మీ ఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించండి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



గుంతకల్ అక్టోబర్ 22 సీమా వార్త గుంతకల్లు రైల్వే జంక్షన్ గుంతకల్లు మాజీ శాసనసభ్యులు రామగౌని జితేంద్ర గౌడ్ గుంతకల్లు జంక్షన్ నందు పర్యటించి రిటైర్డ్ అయినటువంటి రైల్వే ఉద్యోగస్తులను కలిసి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మా కోడలు అయిన గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ తెదేపా కూటమి అభ్యర్థిగా యశోద గారు పోటీ చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ మా ఇంటి కోడలను మీ ఇంటి బిడ్డగా భావించి మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తు పై మొదటి ఓటును యశోదమ్మకు వేసి వేయించి వలసిందిగా అభ్యర్థించడం జరిగింది. మీ వార్డులో ఉన్నటువంటి కూటమి అభ్యర్థులకు కూడా రెండవ ఓటు వేయవలసిందిగా విన్నవించడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలో మీ సమస్యలను మా దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగస్తులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేశాపురం ఎంపీటీసీకి టీడీపీ అభ్యర్థిగా జి. పవిత్ర నామినేషన్ దాఖలు

కూటమి నాయకులు, శ్రేణులతో కలిసి భారీగా తరలివచ్చిన అభ్యర్థి

యువతకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లెకి కృతజ్ఞతలు



పుట్టపర్తి, అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : కొత్తచెరువు మండలం కేశాపురం ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా జి. పవిత్ర గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువు శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలోని నామినేషన్ కేంద్రంలో ఆమె పత్రాలను సమర్పించారు. నారేపల్లి పంచాయతీ బండమీదపల్లికి చెందిన జి. పవిత్ర బీసీ-ఏ బోయ సామాజిక వర్గానికి చెందినవారు. తనకు టికెట్ కేటాయించి అవకాశం కల్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అభ్యర్థి భర్త ఎం. హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి కేశాపురం పరిధిలో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని, గెలుపు ఖాయమని అన్నారు. టీడీపీ సీనియర్ నేత సాలక్కగారి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మంచి ఆదరణ ఉందని, యువ అభ్యర్థి పవిత్రను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామచంద్ర, కేశప్ప, గంగాధ్రి, పెద్దన్న, వీరనారప్ప, ద్యామాసి, మాజీ సర్పంచ్ చెంద్రాయుడు, చెన్నారెడ్డి, ఇబ్రహీం, డీలర్ చంద్ర, రామకృష్ణ, టి. లక్ష్మీనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పకృష్ణమూర్తి యానిమేటర్ కు రాజీనామా



మడకశిర అక్టోబర్ 22 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని రోళ్ళ మండలం వన్నాప్పపాళ్యం గ్రామానికి చెందిన శిల్పకృష్ణమూర్తి గురువారం యానిమేటర్ కు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని సీసీ రంగప్ప కు అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా శిల్పకృష్ణమూర్తి పోటీ చేస్తున్నా నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఏకాదశి సందర్భంగా రుక్మిణి పాండురంగ స్వామికి విశేష పూజలు



బొమ్మనహల్, అక్టోబర్ 22 (సీమవార్త): బొమ్మనహల్ మండలం గుంతకల్లు గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానంలో ఏకాదశి సందర్భంగా గురువారం విశేష పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి శ్రీ రామాంజనేయులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా, దర్శనానికి వచ్చిన భక్తులకు దేవస్థానం పెద్దలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

టిడిపి జెడ్పిటిసి అభ్యర్థిగా సిరియాల ప్రసాద్

నేడు పుట్టపర్తిలో నామినేషన్ దాఖలు




ఓబుళదేవరచెరువు (అక్టోబర్24)సీమవార్త: ఓడి చెరువు మండలం తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా చింతమానుపల్లికి చెందిన సిరియాల ప్రసాద్ నేడు శుక్రవారం పుట్టపర్తి లో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు టిడిపి పార్టీ వర్గాలు విలేకరులకు వెల్లడించారు.టిడిపి పార్టీ అధిష్టానం,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నాపై ఎంతో నమ్మకం ఉంచి నన్ను జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించడాన్ని సిరియాల ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ....తెదేపా అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.మండల కూటమి పార్టీల ముఖ్య నాయకులు,తెదేపా పార్టీ కుటుంబ సభ్యులు,పార్టీ కార్యకర్తల తోపాటు నా మిత్రులు, శ్రేయోభిలాషుల సూచనలు,సహాయ సహకారాలతో ఎన్నికల బరిలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓడిసి మండల టిడిపి జడ్పిటిసి అభ్యర్థిగా సిరియాల ప్రసాద్ అభ్యర్థుల టిడిపి అధిష్టాన నాయకులు ఖరారు చేశారు. శుక్రవారం పుట్టపర్తి కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే గత వారం రోజులుగా ఓడి చెరువు జడ్పిటిసి అభ్యర్థి పై కొనసాగుతున్న సస్పెన్స్ నేటితో తెర పడింది. గురువారం జడ్పిటిసి అభ్యర్థి పై సస్పెన్స్ కొనసాగినప్పటికీ చివరికి ముఖ్య నాయకులు అంత సిరియాల ప్రసాద్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. టిడిపికి కొత్త వ్యక్తి అయినప్పటికీ ఆయన గెలుపు కోసం మండలంలోని టిడిపి నాయకులు అంత ఏకతాటిపై వచ్చారు. ఎట్టకేలకి ఓడిసి మండలంలో సిరియాల ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆహ్వానం పలుకుతూ ఆయన గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయన గెలుపు ఇక లాంచనమే అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

సుండుపల్లిలో రెండో రోజు 24 నామినేషన్లు

టి. సుండుపల్లె, అక్టోబర్ 22సీమ వార్త సుండుపల్లి మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రెండో రోజు 24 నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిరోజు 16 నామినేషన్లు రావడంతో రెండు రోజుల్లో మొత్తం 40 నామినేషన్లు నమోదయ్యాయి. శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో మరింత మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నామినేషన్ల కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అమర్‌నాథరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు

గాండ్లపెంటలో ఎంపీటీసీ నామినేషన్ల జోరు.....

రెండు రోజుల్లో 31 దాఖలు..



గాండ్లపెంట అక్టోబర్ 22 సీమ వార్త..... మండల ప్రాదేశిక ఎన్నికల్లో భాగంగా గాండ్లపెంట మండలంలో ఎంపీటీసీ నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతోంది. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా జరిగింది. రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, సహాయ రిటర్నింగ్ అధికారి సునీత అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. మండలవ్యాప్తంగా మొత్తం ఏడు ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుండగా, నామినేషన్ల దాఖలుకు అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. మొదటి రోజు బుధవారం ఏడు నామినేషన్లు దాఖలు కాగా, రెండో రోజు గురువారం మరో 24 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో రెండు రోజుల్లో మొత్తం 31 నామినేషన్లు నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.పార్టీల వారీగా పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ నుంచి నాలుగు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 21, జనసేన పార్టీ నుంచి నాలుగు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకటి, భారతీయ జనతా పార్టీ నుంచి ఒక నామినేషన్ దాఖలయ్యాయి. ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుతో అభ్యర్థులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు అవసరమైన పత్రాలతో నామినేషన్లు సమర్పిస్తున్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎస్ఐ సుమతి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మూడంచెల భద్రతను ఏర్పాటు చేసి కార్యాలయం పరిసర ప్రాంతాల్లో నిఘా ఉంచారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా అభ్యర్థులు, వారి మద్దతుదారుల రాకపోకలను పర్యవేక్షించారు. ఎన్నికల నిబంధనలు అమలయ్యేలా అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించారు.

చెన్నె కొత్తపల్లి మండలంలో 34 నామినేషన్ దరఖాస్తులు.





చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 23 (సీమ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని చెన్నె కొత్తపల్లి మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండవ రోజు అయిన గురువారం 34 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి సూర్యనారాయణ అన్నారు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈరోజు టోటల్ 34 నామినేషన్ దరఖాస్తులు వచ్చాయన్నారు వీటిలో తెలుగుదేశం పార్టీ చెందిన అభ్యర్థులు 19 మంది అలాగే వైసిపి పార్టీకి చెందిన అభ్యర్థులు 13 మంది స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు మొత్తం 34 మంది నామినేషన్లు దరఖాస్ చేశారని ఆర్వసి సూర్యనారాయణ తెలిపారు మండలంలో నిన్నటి రోజున 17 ఈ రోజున 34 మొత్తం 51 నామినేషన్లు దరఖాస్తులు వచ్చాయని ఆయన అన్నారు .ఇంకా కేవలం ఒకరోజు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడానికి అవకాశం ఉన్నదన్నారు. 13 ఎంపీటీసీలుగాను టిడిపి అన్ని ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేసారని వైసిపి పార్టీ వారు కేవలం 11 బు ఎంపీటీసీలకు నామినేషన్ వేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోఆర్ ఓ సూర్యనారాయణ. ఎంపిడిఓ బాలకృష్ణుడు అశోక్ కుమార్ నాయక్ తహసిల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

డి.హీరేహాల్‌లో టీడీపీ నామినేషన్ల జోరు.. భారీగా తరలివచ్చిన శ్రేణులు


...నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య ఎంపీటీసీ నామినేషన



డి.హీరేహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): డి.హీరేహాల్ మండల కేంద్రంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది. తెలుగుదేశం పార్టీ తరపున నామినేషన్లు దాఖలు చేసే సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నాయకులు, కార్యకర్తల సందడితో నామినేషన్ల కేంద్రం వద్ద రాజకీయ వాతావరణం నెలకొంది. ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ శ్రేణులు ఉత్సాహంగా నామినేషన్ల ప్రక్రియలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. మండల కేంద్రంలో పార్టీ శ్రేణుల సందడి కనిపించగా, నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, మండల కన్వీనర్ కాదులూరు మోహన్‌రెడ్డి, ఆర్య వైశ్య చైర్మన్ నాగల్లి రాజు, టీడీపీ సీనియర్ నాయకులు పత్తి ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, మాకాశి వెంకటేశులు, మాజీ ఎంపీపీ నాగల్లి పుష్పావతి, మాజీ సర్పంచ్ బి. లక్ష్మిదేవి, బి. కేశవ, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, కనికిరి వన్నూరస్వామి, తలారి సురేష్, లింగంపల్లి హనుమంత, మాకాశి బసవరాజు, బి. నాగయ్య, ఎం. వంద్రప్ప, నాగిరెడ్డి, బుడ్డేకల్లు హనుమంతు, వడ్డే భాస్కర్, పులకుర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

రూరల్ సిఐ రాజకుమార్



అమరాపురం అక్టోబర్ 22సీమవార్త మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ స్థానాల కోసం నామినేషన్ల కార్యక్రమం రెండో రోజు కొనసాగుతున్న తరుణంలో మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ గురువారం పరీక్షలు చేశారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పీ శివప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై వలి భాష సమక్షంలో పరిశీలించారు. మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్ నామినేషన్ల సందర్భంగా చేపట్టిన భద్రతపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికలలో జరుగుతున్నటువంటి నామినేషన్ ప్రక్రియను ఇవన్నీ రాజకీయ పార్టీల నాయకులు సహకరించి శాంతియుతంగా నామినేషన్ వేసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు స్థానిక పోలీసులకు సహకరించి శాంతియుతంగా ఎన్నికల నామినేషన్ జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైవలిభాష, ఏఎస్ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్, వెంకట రమణ, రుద్రేశ్, విజయ భాస్కర్, కానిస్టేబుల్ శ్రీనాథ్, దాదా పీర్, బాలు, హరి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి యశోదకేశవయ్య...



పెనుకొండ అక్టోబర్ 22 సీమవార్త. పెనుకొండ మండల టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య గురువారం నామినేషన్ దాకలు చేసారు. ఉదయం పెనుకొండ నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులతో కలసి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి తరలి వెళ్లారు. అనంతరం ఆమె తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందచేశారు. అనంతరం యశోద కేశవయ్య మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సిఎం చంద్రబాబూ.. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్.. మంత్రి లోకేషబాబు కృషి అపారమన్నారు. మంత్రి సవిత తమపై నమ్మకం ఉంచి టికెట్ ఇవ్వడం సంతోష కరమని ఆమె నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. ప్రజలు... పార్టీ శ్రేణుల అండదండలు తమకు ఉన్నాయని బారీ మెజార్టీ తో గెలుస్తామని తెలియజేశారు.

రెండవ రోజు 39 నామినేషన్లు దాఖలు



మడకశిర అక్టోబర్ 22 సీమ వార్త స్థానిక ఎన్నికల నామినేషన్ల కార్యక్రమంలో భాగంగా గురువారం 39 నామినేషన్లు వివిధ పార్టీల నుండి దాఖలు అయినట్లు ఏ ఆర్ ఓ సోనియాబాయి తెలిపారు. మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు కాగా గురువారం కాంగ్రెస్ పార్టీ నుండి 10, వైకాపా నుండి 19, టిడిపి నుండి 9, స్వతంత్ర అభ్యర్థి పొగరు నామినేషన్లు దాతలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 40 నామినేషన్లు దాఖలు అయినట్లు ఏ ఆర్ ఓ సోనియా భాయి తెలిపారు.

రెండవ రోజు నామినేషన్ల జోరు


నామినేషన్లు వేసిన టిడిపి ,వైకాపా, కాంగ్రెస్ అభ్యర్థులు



అమరాపురం అక్టోబర్ 22 సీమవార్త మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం నందు రెండవ రోజు ఎంపీటీసీ స్థానాలకు గురువారం తెలుగుదేశం తరపున 15 ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 19, జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున 10, ఇండిపెండెంట్ కు చెందిన ఒకటి నామినేషన్లను నాయకులు దాఖల వేశారు. ఈ సందర్భంగా దాదాపు ఎంపీటీసీ స్థానాలకు మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలా చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా, ఉప ఎన్నికల అధికారి ఎంపీడీవో రామారావు, తహసిల్దార్ హనుమంతు, ఈ ఓ ఆర్ డి ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ తదితరులు 45 నామినేషన్లను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున ఆలదపల్లి రామకృష్ణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వీర నాగప్ప, బసవనపల్లి వైకాపా తరపున దాసరి శ్రీరామ్ వారి సోదరుడి కుమార్తె హనుమక్క, కాంగ్రెస్ పార్టీ తరపున తమ్మడేపల్లి- 1 బీసీ ఈరన్న తమ నామినేషన్లను దాఖలు చేశారు. దాదాపు మూడు పార్టీల తరపున 45దాకా నామినేషన్లను అభ్యర్థులు రాత్రి 7 గంటల వరకు దాఖలు వచ్చేసి నట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై వలిభాష గట్టి బందోబస్తు తమ సిబ్బందితో నిర్వహించారు.

పట్టణంలో జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం..

జనసేన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుండుమల రాధాకృష్ణ శారదమ్మ గెలుపే లక్ష్యంగా కూటమి నాయకుల కదలిక



మడకశిర అక్టోబర్ 22 సీమ వార్త జనసేన మున్సిపల్ చైర్మన్ శారదా రాధాకృష్ణ గెలుపే ధ్యేయంగా పట్టణములో ముమ్మరంగా ప్రచార కార్యక్రమం హోరెత్తించారు. జనసేన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా శారద రాధాకృష్ణను ఆ పార్టీ నాయకులు ప్రకటించి బి ఫారం అందించడంతో ఒక్కసారిగా నాయకులు కార్యకర్తల్లో ఆనందం ఉప్పొంగి చైర్మన్ అభ్యర్థిని గెలిపించాలని ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు ప్రచార కార్యక్రమం జోరందించారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను, పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళికలను ప్రజలకు వివరించారు. గుండుమల రాధాకృష్ణ శారదమ్మ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే, మడకశిరను అన్ని రంగాల్లోనూ ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేశారు.

రాజకీయ విమర్శల్లో పరిధి దాటొద్దు.. రాచమల్లుకు కొండారెడ్డి హితవు

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి టీడీపీ నాయకుడు కొండారెడ్డి సూచన



ప్రొద్దుటూరు, అక్టోబర్ 22 (సీమవార్త): రాజకీయ విమర్శలు చేసేటప్పుడు నాయకులు సంయమనం పాటించాలని టీడీపీ నాయకుడు నంద్యాల కొండారెడ్డి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సూచించారు. గురువారం ప్రొద్దుటూరులోని ఎస్.కె.ఎస్.సి. డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ద్వారా ప్రజల మద్దతు పొంది గెలవడమే లక్ష్యంగా ఉండాలని, వ్యక్తిగత విమర్శలు, అభ్యంతరకర వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.ప్రొద్దుటూరులో ప్రశాంత వాతావరణం కొనసాగాలని, రాజకీయ విభేదాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని కొండారెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి 23 ఎమ్మెల్యే స్థానాలు వచ్చాయని విమర్శించిన రాచమల్లు, ఆ తర్వాత వైసీపీకి 11 స్థానాలే వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతు ఆశించిన స్థాయిలో లభించకపోవడంతోనే అసహనంతో వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.గత ఎన్నికల సమయంలో పోలీసుల సహాయంతో ప్రత్యర్థి అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని కొండారెడ్డి విమర్శించారు. రాచమల్లు తన భార్య రమాదేవితో నామినేషన్ ఉపసంహరింపజేసిన అంశాన్ని ప్రస్తావిస్తూ, సొంత కుటుంబ సభ్యుల విషయంలో ఒక విధంగా, పార్టీ నాయకుల విషయంలో మరో విధంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాల రాఘవరెడ్డితో రాజీనామా చేయించాలని ఆయన సవాల్ విసిరారు. ఎన్నికల్లో గెలిచిన వారిని సమాధి చేస్తామనే తరహాలో బెదిరింపు వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, ఇలాంటి వ్యాఖ్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. టీడీపీ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పనిచేస్తోందని కొండారెడ్డి తెలిపారు. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ ప్రజాశాంతికి భంగం కలగకుండా ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్‌తో పాటు టీడీపీ నాయకులు వంగనూరు మురళీధర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, సీతంపల్లె చంద్ర, కుతుబుద్దీన్, తలారి పుల్లయ్య, బొమ్మిరెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వార్తకు హెడ్‌లైన్‌ను మరింత ఘాటుగా కావాలా, లేక పత్రికా శైలిలో సూటిగా ఉండాలా?

గుడిబండ మండలం కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థిగా సన్నమ్మ నాగరాజు నామినేషన్



మడకశిర అక్టోబర్ 22 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా సన్నమ్మ నాగరాజు గురువారం సత్యసాయి జిల్లా జెడ్పీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో పోటీ చేయాలని అధిష్టానం ఆదేశించడంతో ప్రతి ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం జరుగుతుందని, దానిలోని భాగంగానే జెడ్పిటిసి కి కూడా నామినేషన్ వేస్తున్నట్లు నాగరాజు తెలిపారు.

డి.హీరేహాల్‌లో ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్లు

అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట పోలీసు బందోబస్తు



డి.హీరేహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల కేంద్రం వద్ద పోలీసు సిబ్బందిని నియమించి, ప్రక్రియ సజావుగా సాగేలా నిరంతరం పర్యవేక్షించారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. పోలీసుల భద్రత నడుమ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.ఈ బందోబస్తులో పోలీసు సిబ్బంది సుంకన్న, నాగరాజు, అశోక్, గంగన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ తరఫున కొత్తపల్లి మహేంద్ర నామినేషన్





బొమ్మనహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): బొమ్మనహాల్ మండల జడ్పీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున కొత్తపల్లి మహేంద్ర నామినేషన్ దాఖలు చేశారు. రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.టీడీపీ అభ్యర్థిగా కొత్తపల్లి మహేంద్ర నామినేషన్ దాఖలు చేయడంతో బొమ్మనహాల్ మండలంలో రాజకీయ సందడి నెలకొంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభ్యర్థికి తమ మద్దతు తెలిపారు. పార్టీ నాయకులు, శ్రేణుల సమక్షంలో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ముల్లంగి నారాయణస్వామి, పయ్యావుల అనిల్, పయ్యావుల రమేష్, కే. అనిల్, కురుబ వన్నూరు స్వామి,పయ్యావుల నాగరాజు, కొత్తపల్లి రవి, కొత్తపల్లి శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున, రఘు, కొత్తపల్లి కిష్టప్ప, ఉప్పర శ్రీనివాసులు, ముల్లంగి భాస్కర్, వేపమాను లేపాక్షి, రెడ్డిమాసి వెంకటేశ్వర్లు, టీ. ప్రదీప్, కే. రవి తదితరులు పాల్గొన్నారు.

కేశాపురం ఎంపీటీసీకి వైసీపీ అభ్యర్థిగా వి. హారతి నామినేషన్ దాఖలు

కొత్తచెరువు జూనియర్ కళాశాలలో పత్రాల సమర్పణ

మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థి





పుట్టపర్తి, అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : కొత్తచెరువు మండలం కేశాపురం ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా వి. హారతి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, ఎంపీపీ నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారుల సమక్షంలో ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నారేపల్లి గ్రామానికి చెందిన వి. హారతి బీసీ-ఏ బోయ సామాజిక వర్గానికి చెందినవారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, స్థానిక వైసీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభ్యర్థి తరపున కేశాపురం మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేశాపురం ఎంపీటీసీ పరిధిలో వైసీపీకి మంచి పట్టు ఉందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వి. హారతిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి, మహిళా సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి భర్త చంద్ర ప్రకాష్, వైసీపీ నాయకులు తిప్పారెడ్డి, నారేపల్లి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, ప్రకాష్, లాయర్ చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్ర, విశ్వనాథ్, కేశాపురం, మైలసముద్రం, నారేపల్లి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి చల్లా సువర్ణ ప్రకాష్ రెడ్డి.




పెనుకొండ అక్టోబర్ 22 సీమవార్త. పెనుకొండ మండల వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి చల్లా సువర్ణ ప్రకాష్ రెడ్డి గురువారం నామినేషన్ దాకలు చేసారు. పెనుకొండ నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులతో కలసి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కేంద్రానికి తరలి వెళ్లారు.అనంతరం ఆమె తన నామినేషన్ పత్రాలను జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందచేశారు. అనంతరం సువర్ణ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అపారమన్నారు.వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ తమపై నమ్మకం ఉంచి టికెట్ ఇవ్వడం సంతోష కరమని ఆమె నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. ప్రజలు... పార్టీ శ్రేణుల అండదండలు తమకు ఉన్నాయని బారీ మెజార్టీ తో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

నామినేషన్ వేసిన వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి చల్లా సుంకమ్మ.

పెనుకొండ అక్టోబర్ 22 సీమవార్త. పెనుకొండ మండల వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి చల్లా సువర్ణ ప్రకాష్ రెడ్డి గురువారం నామినేషన్ దాకలు చేసారు. పెనుకొండ నుంచి పార్టీ శ్రేణులతో కలసి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కేంద్రానికి తరలి వెళ్లారు. అనంతరం ఆమె తన నామినేషన్ పత్రాలను జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందచేశారు. అనంతరం చల్లా సుంకమ్మ మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తమను గెలిపిస్తాయన్నారు.వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్ అండ్ బీ రోడ్డు నాణ్యతపై తనిఖీ



టి సుండుపల్లి అక్టోబర్ 22సీమ వార్త మండల పరిధిలోని ఈదల వంక నుంచి సుండుపల్లి-- రాయచోటి సరిహద్దు వరకు ఇటీవల చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్డు పనులను గురువారం నాణ్యత నియంత్రణ అధికారులు తనిఖీ చేశారు.రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లను పరిశీలించి కొలతలు చేపట్టారు.రహదారి నాణ్యతను అంచనా వేసేందుకు పలుచోట్ల తారు రోడ్డును తవ్వి, పనుల్లో ఉపయోగించిన పదార్థాల నాణ్యత, మందాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ నాణ్యత నియంత్రణ డీఈ విజయ్ చంద్రారెడ్డి, జేఈ కుమార్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం



టి సుండుపల్లి అక్టోబర్ 22సీమ వార్త మండల పరిధిలోని రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని దేవాండ్లపల్లిలో డాక్టర్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. వంశపారంపర్య కారణాలతోపాటు పొగాకు వినియోగం, ధూమపానం, మద్యం, హానికర రసాయనాలు, రేడియేషన్ వంటి అంశాలు కొన్ని రకాల క్యాన్సర్లకు కారణమవుతాయని వివరించారు. నోరు, గొంతు, ఊపిరితిత్తులు, కాలేయం, జీర్ణవ్యవస్థ, పెద్దపేగు, రొమ్ము, గర్భాశయ ముఖద్వారం వంటి భాగాలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఉపయోగపడుతుందని, అర్హులైన బాలికలకు వైద్యుల సూచన మేరకు టీకా వేయించాలని తెలిపారు. అనంతరం క్యాన్సర్‌తో బాధపడుతున్న వారి ఇళ్లను సందర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ వీరనారాయణ, హెచ్ఈ సుగుణమ్మ, సూపర్‌వైజర్ పార్వతమ్మ, లింక్ వర్కర్ నాగార్జున, సీహెచ్ఓ సాల్మోహన్, ఏఎన్ఎం అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో రోజు సాపిగా నామినేషన్ లు.

:-, వైకాపా8,టిడిపి 5.



పెనుకొండ అక్టోబర్ 22సీమవార్త. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం లో గురువారం రెండో రోజు నామినేషన్లు సాపిగా వేశారు. వైఎస్సార్ కు దుద్దేబండ ఎంపీటీసీ గా నాగలక్ష్మమ్మ, ఎర్రమంచికి వీరజిన్నా, గుట్టూరుకు నిర్మల, మావటూరుకు ఉప్పర సుశీలమ్మ, మునిమడుగుకు రాములమ్మ, నాగలూరుకు అరుణబాయి, రాంపురం కు అంజేనాయక్, శెట్టిపల్లికి అమ్మాజీ లు ఎంపీటీసీ ల స్థానాలకునామినేషన్ లు దాకలు చేశారు.అలాగే టిడిపి ఎంపిటిసీ స్థానాలకు నాగులూరు కు దండు మమత ఈశ్వర్‌ప్రసాద్,రాంపురం కు ముత్యాలు నాయక్,దుద్దెబండకు రమకృష్ణ,గుట్టూరుకు బోయ ఆదిశేషు,మునిమడుగు లక్ష్మీదేవి,ఎర్రమంచికి రాజశేఖర్ లు తమ నామినేషన్ లు దాకలు చేశారు. అలాగే వారికి సపోర్ట్ గా డమ్మి అభ్యర్థులు కూడ నామినేషన్ వేశారు. ఈసందర్భంగా డీఎస్పీ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎసైలు వెంకటేశ్వర్లు, రాఘవయ్య లు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా పెద్ద ఎత్తున బందోబస్త్ ఏర్పాటు చేశారు.

పోతులకుంట ఎంపీటీసీకి టీడీపీ అభ్యర్థిగా వడ్డే మల్లమ్మ నామినేషన్

కొత్తచెరువు శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో నామినేషన్ దాఖలు

గ్రామాభివృద్ధే లక్ష్యమన్న అభ్యర్థి భర్త వెంకటేష్





పుట్టపర్తి, అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం పోతులకుంట ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వడ్డే మల్లమ్మ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, ఎంపీపీ నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారుల సమక్షంలో ఆమె తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థి వడ్డే మల్లమ్మ మాట్లాడుతూ, తనకు ఎంపీటీసీగా పోటీ చేసే అవకాశం కల్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అభ్యర్థి భర్త వి. వెంకటేష్ మాట్లాడుతూ, పోతులకుంట పంచాయతీ ప్రజలంతా తమ అభ్యర్థికి ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పోతులకుంట గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషి చేసి పోతులకుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒకే వ్యక్తి...ఓడి చెరువు ఎంపీటీసీ-2 స్థానాని కి బిజెపి,స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్

ఓబులదేవరచెరువు (అక్టోబర్23)సీమవార్త: ఓడి చెరువు ఎంపీటీసీ-2 స్థానానికి ఎం.క్రిష్టప్ప అనే వ్యక్తి భారతీయజనతాపార్టీ, స్వతంత్ర అభ్యర్థిగా రెండు నామినేషన్లను వేశారు.ఓడి చెరువు మండలం ఆకుతోటపల్లి చెందిన కిష్టప్ప రెండు నామినేషన్ ఫారాలను బిజెపి,స్వతంత్ర అభ్యర్థిగా సమర్పించారు. దీంతో ఈ నామినేషన్ దాఖలపై చర్చనీయాంశంగా మారింది.ఈ విషయంపై కిష్టప్పను ప్రశ్నించగా... ఓ ప్రధాన పార్టీకి కొన్నేళ్లుగా సేవలు అందించినా నాయకులు తనను పట్టించుకోలేదన్నారు. ఆ పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి, కార్యక్రమాలకు విశేషంగా తోడ్పాటు అందించానన్నారు. కొంతమంది పెద్ద నాయకులు అజమాయిషి చేస్తూ నిజమైన కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్నారు.దీంతో విసిగిపోయి...ఒకటి స్వతంత్ర అభ్యర్థిగా, రెండు బిజెపి పార్టీ తరపున నామినేషన్లు దాఖలు చేశానన్నారు. ఎంపీటీసీ-2 స్థానానికి అభ్యర్థిగా ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి తీరుతాననే ఆత్మవిశ్వాసాన్ని ఆయన వెల్లబుచ్చారు.



కొత్తచెరువు-1 ఎంపీటీసీకి టీడీపీ అభ్యర్థిగా షేక్ నుస్రత్ నామినేషన్ దాఖలు

కూటమి నాయకులు, శ్రేణులతో కలిసి భారీగా తరలివచ్చిన అభ్యర్థి

అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డికి కృతజ్ఞతలు



పుట్టపర్తి, అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : కొత్తచెరువు మండలం కొత్తచెరువు-1 ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా షేక్ నుస్రత్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువు శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలోని నామినేషన్ కేంద్రంలో ఆమె పత్రాలను సమర్పించారు. కొత్తచెరువు గ్రామానికి చెందిన షేక్ నుస్రత్ బీసీ - ఈ షేక్ ముస్లిం సామాజిక వర్గానికి చెందినవారు. తనకు టికెట్ కేటాయించి అవకాశం కల్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అభ్యర్థి భర్త షేక్ నబి రసూల్ మాట్లాడుతూ కొత్తచెరువు-1 ఎంపీటీసీ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో షేక్ నుస్రత్ గెలుపు ఖాయమని, గెలిచిన తర్వాత గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అభ్యర్థి తరపున కొత్తచెరువు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా మాట్లాడుతూ కొత్తచెరువు-1 ఎంపీటీసీ పరిధిలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందేలా కృషి చేస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారంతో త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో షేక్ నుస్రత్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బండ్లపల్లి ఎంపీటీసీకి టీడీపీ అభ్యర్థిగా వి. క్రిష్టప్ప నామినేషన్ దాఖలు

బీసీలకు పెద్దపీట వేసిన కూటమి..సీనియర్ నేతకే అవకాశం కల్పించిన టిడిపి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానన్న అభ్యర్థి



పుట్టపర్తి,అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : కొత్తచెరువు మండలం బండ్లపల్లి ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా వన్నూరప్పల్లికి చెందిన సీనియర్ నేత వి. క్రిస్టప్ప గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువు శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలోని నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారికి ఆయన పత్రాలు అందజేశారు. ఆయన వెంట టీడీపీ ముఖ్య నేతలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. బీసీ-ఏ వడ్డే సామాజిక వర్గానికి చెందిన క్రిష్టప్ప పార్టీలో చాలా కాలంగా క్రియాశీలకంగా ఉంటూ సేవలందిస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతకు అవకాశం కల్పించడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన అనుభవాన్ని గ్రామాల అభివృద్ధికి ఉపయోగిస్తానని, కూటమి ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, బండ్లపల్లి ఎంపీటీసీ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, ప్రజలంతా తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కారు బోల్తా: ఒకరు మృతి.



పావగడ: అక్టోబర్ 22 సీమ వార్త పావగడ: తాలూకాలోని రాజవంతి సమీపంలో కారు అదుపుతప్పి గుంతలో పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు.మృతుడు పట్టణంలోని ఎం.ఇ.ఆర్ లేఅవుట్ నివాసి నరసింహమూర్తి (28) గా గుర్తించారు. గాయపడిన డ్రైవర్ శాంతినగర్ కు చెందిన చంద్రశేఖర్.బుధవారం రాత్రి 10.30 గంటల సమయంలో టయోటా ఇటియోస్ కారులో పావగడ నుండి రాజవంతి వైపు వెళ్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ మేరకు పావగడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

పులివెందులలో టీడీపీ ఎన్నికల శంఖారావం.



పులివెందుల అక్టోబర్ 22 (సీమ వార్త) స్థానిక సంస్థల ఎన్నికల వేళ పులివెందులలో రాజకీయ వేడి రాజుకుంది.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పట్టణంలో జోరు పెంచింది.22-10-26 గురువారం పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాంతంలో నల్లగారి భాస్కర్ రెడ్డి,నల్లగారి అనురాధ, తుగుట్ల గీత కుమారి వారి యొక్క బంధువులు మరియు కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు.ప్రతి ఇంటికి,ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,కూటమి అభ్యర్థులను గెలిపించాలని తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులకు మరియు తెలుగుదేశం పార్టీ తరుపున చైర్మెన్ అభ్యర్థి తుగూట్ల.గీత కుమారికి వేసి వేయించి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. పులివెందుల మున్సిపాలిటీలో మొత్తం 40 వార్డులు ఉండగా, ఇప్పటికే 20 వార్డులు ఏకగ్రీవమైన నేపథ్యంలో మిగిలిన వార్డులతో పాటు చైర్‌పర్సన్ స్థానానికి ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీల ప్రచారంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది.

అమరాపురం జడ్పిటిసి అభ్యర్థిగా సివరద్రప్ప

మడకశిర అక్టోబర్ 22 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండల జడ్పిటిసిగా శివ రుద్రప్పను ఎంపిక చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే జంపు కార్యాలయంలో గురువారం అమలాపురం సీనియర్ టిడిపి నాయకుల సలహాతో సుదీర్ఘ చర్చల అనంతరం సివరద్రపను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. పార్టీ ఆవిర్భావము నుండి తెలుగుదేశం పార్టీలోనే ఉండి తెలుగుదేశం పార్టీకి ఎంతో అభివృద్ధి చేసిన శివ రుద్రప్పను జడ్పిటిసిగా ఎంపిక చేయడంతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

జడ్పీటీసీ అభ్యర్థిగా సుగవాసి ప్రసాద్ బాబు నామినేషన్



గాలివీడు అక్టోబర్ 22సీమ వార్త అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు గాలివీడు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు మద్దతుగా తరలివచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సుగవాసి ప్రసాద్ తెలిపారు.

డి.హీరేహాల్‌లో టీడీపీ--వైసీపీ మధ్య సమాన పోటీ

...రెండు పార్టీల నుంచి చెరో 14 నామినేషన్లు.. రెండో రోజు మొత్తం 28 దాఖలు





డి.హీరేహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. బుధవారం మొత్తం 28 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున 14, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తరఫున 14 నామినేషన్లు సమర్పించారు. రెండు ప్రధాన పార్టీల నుంచి సమాన సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడంతో మండలంలో ఎంపీటీసీ ఎన్నికలపై రాజకీయ ఆసక్తి నెలకొంది. నామినేషన్ల ప్రక్రియలో ఇరు పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా పాల్గొనడంతో ఎన్నికల సందడి కనిపిస్తోంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది. దీంతో మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పరిణామాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి కొనసాగుతోంది.

బైరాపురం ఎంపీటీసీకి టీడీపీ అభ్యర్థిగా కే రవికుమార్ నామినేషన్

కొత్తచెరువు జూనియర్ కళాశాలలో పత్రాల సమర్పణ

గ్రామాభివృద్ధే లక్ష్యమన్న ఎంపీటీసీ అభ్యర్థి



పుట్టపర్తి,అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం బైరాపురం ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థిగా కే రవికుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, ఎంపీపీ నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారుల సమక్షంలో ఆయన తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. బైరాపురం గ్రామానికి చెందిన కే. రవికుమార్ బీసీ-బీ కురుబ సామాజిక వర్గానికి చెందినవారు. గతంలో బైరాపురం గ్రామ మాజీ సర్పంచ్ గా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని, ప్రజలంతా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాచికుంట లో భీమ్ యువసేనా సంఘం రిజిస్ట్రేషన్ కావడంతో సంబరాలు



అమరాపురం అక్టోబర్ 22 సీమవార్త మండల పరిధిలోని కాచికుంట గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత కాలనీకి చెందిన భీమ్ యువసేనా సంఘం కాచికుంట పేరుతో రిజిస్ట్రేషన్ కావడంతో గురువారంనసంఘం ప్రారంభోత్సవ సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణంలో సంఘ సభ్యులు మానవహారం గా ఏర్పడి జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా సంఘం యొక్క ఉద్దేశ్యం సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా గ్రామీణ ప్రాంత ప్రజలను అభివృద్ధి చేసే పనిని అనేక రకాల కార్యక్రమాల ద్వారా చేపట్టడం. దళితుల పట్ల ఎక్కువ అభిమానం కలిగి, దళితుల అభ్యున్నతి కోసం పగలు రాత్రి శ్రమిస్తోందన్నారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ, మేము సమాజ సేవ చేయడం, ప్రజల ఆశయాల కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండి, దళితుల, అణగారిన వర్గాల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేస్తామని తెలిపారు. మేము 20 సంవత్సరాల నుండి ఈ సంఘాన్ని ఎటువంటి సమోదు లేకుండా నడుపుతూ వస్తున్నాము.నా సభ్యులందరికీ అభినందనలు తెలియజేయాలనుకుంటున్నాము. దళితుల పక్షాన, సంఘం పక్షాన ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా దళితుల పక్షాన ఈ సంఘాన్ని నడుపుకుంటూ వెళ్తామని తెలిపారు. సభ్యులు మాట్లాడుతూ, మా గ్రామంలో అంబేద్కర్ విగ్రహ స్థాపన చేయడానికి పగలు రాత్రి శ్రమిస్తున్నాము. మా లక్ష్యం మరియు సమాజ సేవే దళితుల పక్షాన ఉంటుందని వారు తెలిపారు.

ఎన్నికల నియమాలను పాటించడమే పోలీసు అధికారుల చేసిన నేరమా

పోలీసులపై తప్పుడు ఆరోపణలు దేనికి సంకేతంలి చెన్నేకొత్తపల్లి మండల అధిక శాతం ప్రజల ప్రశ్న.



చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 22 (సీమ వార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమాలను అమలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటుంటే,కొందరు పనికట్టుకుని పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటన్న ప్రశ్న చెన్నేకొత్తపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రెండవరోజైన గురువారం నామినేషన్ల పర్వం జరిగింది. ఎన్నికల విధులలో భాగంగా ఒక సి.ఐ.అలాగే స్థానిక ఎస్. ఐ .లు ఎన్నికలు ప్రశాంతంగా,జరిగేలా చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా మొత్తం 34 నామినేషన్లు దాఖలయ్యాయి.వీటిలో టీడీపీ వారు 19, వైసిపి వారు 13, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు వేశారు.వైసిపి పార్టీకి చెందిన ఓబులంపల్లి ఎంపీటీసీ అధిలక్ష్మమ్మ భర్త వెంకటరామిరెడ్డి ని టీడీపీ వారు దాడి చేసి రక్త గాయాలు చేసారు. ఈ విషయం ఎన్నికల విధులలో వున్న సి.ఐ. ఇస్మాయిల్, స్థానిక ఎస్. ఐ. ఎస్ సత్యనారాయణ లకు రక్త గాయాలను ,దాడి చేసిన వైనాన్ని చూపించారు. దీంతో ఎలాంటి సంఘటనలు జరుగకుండా గట్టి చర్యలు పోలీసులు తీ సుకున్నారు.ముఖ్యంగా వెంకటంపల్లి వైసిపి ఎంపీటీసీ అభ్యర్థిని వరదమ్మగారి పార్వతమ్మ నామినేషన్ దాఖలు చేసింది.ఈమెను బలపరచడానికి వచ్చిన ఆమె కూతురు ఎన్నికల విధులలో వున్న సి.ఐ.ఇస్మాయిల్ కు నామినేషన్ వేయడానికి, కొందరు అడ్డుపడుతున్నప్పటికి ఎన్నికల నియమావళి లో భాగంగా ప్రశాంతంగా నామినేషన్ వేయడానికి పోలీసుల గట్టి చర్యలు పై సంతోషం వ్యక్తం చేస్తూ సి. ఐ. కి కృతజ్ఞతగా కరచాలనం చేసింది.వీటిని ఫోటో తీసి, కొందరు ఓర్వలేక అధిష్టానం దృష్టికి పోలీసుల కు వ్యతిరేకంగా ఆరోపణలు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వచ్చి పోలీసులకు వ్యతిరేకంగా మాట్లాడడం పట్ల మండల ప్రజలు చర్చించి కుంటూ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా పోలీసులు తమ విధులను నిర్వర్తించడం తప్పా? నిబంధనలను అమలు చేయడమే వారు చేసిన నేరమా? అంటూ మండల ప్రజల్లో అధికశాతం మంది ప్రశ్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పోలీసుల విధి. ప్రజల భద్రతను కాపాడటంతోపాటు ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత కూడా పోలీసులపై ఉంటుంది. అయితే, పోలీసులు తమ విధుల్లో భాగంగా తీసుకునే చర్యలపై కొందరు ఆరోపణలు చేస్తున్నట్లయితే, వాటి వెనుక వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు చట్టపరిధిలో వ్యవహరిస్తున్నారా? ఎవరిపట్లనైనా పక్షపాతం చూపుతున్నారా? అనే అంశాలను ఆధారాలతో పరిశీలించాలి. ఆరోపణలు వచ్చినంత మాత్రాన పోలీసులు తప్పు చేసినట్లు కాదు; అదే సమయంలో పోలీసుల చర్యలు కూడా చట్టపరిధిలోనే ఉండాలి. ఎన్నికల సమయంలో రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, చట్టబద్ధమైన మార్గంలో పరిష్కారం కోరాలి. పోలీసులపై ఆరోపణలు చేసే వారు వాటికి తగిన ఆధారాలు చూపించాలి. విధులు నిర్వర్తించే పోలీసులకు ప్రజలు సహకరించాలి. అదే సమయంలో పోలీసులు కూడా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలి. అప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా జరిగి ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం మరింత బలపడుతుంది.అని చెన్నేకొత్తపల్లి మండల ప్రజలు చర్చించి కుంటున్నారు.

డి.హీరేహాల్‌లో వైసీపీకి 21.. టీడీపీకి 18 నామినేషన్లు

రెండో రోజు 28 నామినేషన్లు.. ఇప్పటివరకు మొత్తం 40 దాఖలు

డి.హీరేహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి అక్టోబర్ 22వ తేదీ నాటికి మొత్తం 40 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల అధికారి నివేదిక ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి 21, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి 18 నామినేషన్లు నమోదయ్యాయి. మరో నామినేషన్ స్వతంత్ర అభ్యర్థి నుంచి దాఖలైంది. పార్టీల వారీగా చూస్తే వైసీపీ నుంచి అత్యధికంగా 21 నామినేషన్లు, టీడీపీ నుంచి 18 నామినేషన్లు వచ్చాయి. కాంగ్రెస్, జనసేన పార్టీల నుంచి ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. ఇతర పార్టీల నుంచి కూడా నామినేషన్లు నమోదు కాలేదు. రెండో రోజు ఒక్కరోజే 28 నామినేషన్లు దాఖలు కావడంతో మొత్తం నామినేషన్ల సంఖ్య 40కి చేరింది. దీంతో మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి నెలకొంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది.

నామినేషన్ వేసిన వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి కలిపి నాగేంద్ర



రొద్దం అక్టోబర్ 22 సీమవార్త. రొద్దం మండల వైకాపా జడ్పీటీసీ కలిపి నాగేంద్ర గురువారం నామినేషన్ దాకలు చేసారు. రొద్దం మండలము నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులతో కలసి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కేంద్రానికి తరలి వెళ్లారు. అనంతరం అతను తన నామినేషన్ పత్రాలను జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందచేశారు. అనంతరం కలిపి నాగేంద్ర మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అపారమన్నారు.వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ తమపై నమ్మకం ఉంచి టికెట్ ఇవ్వడం సంతోష కరమని ఆమె నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. ప్రజలు... పార్టీ శ్రేణుల అండదండలు తమకు ఉన్నాయని బారీ మెజార్టీ తో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పులివెందులలో టీడీపీ ఎన్నికల శంఖారావం.





పులివెందుల అక్టోబర్ 22 (సీమ వార్త) స్థానిక సంస్థల ఎన్నికల వేళ పులివెందులలో రాజకీయ .మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పట్టణంలో జోరు గా ప్రచారం చేస్తున్నారు పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాంతంలో నల్లగారి భాస్కర్ రెడ్డి,నల్లగారి అనురాధ, తుగుట్ల గీత కుమారి కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు.ప్రతి ఇంటికి,ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,కూటమి అభ్యర్థులను గెలిపించాలని తమ అమూల్యమైన ఓటును కూటమి అభ్యర్థులకు మరియు తెలుగుదేశం పార్టీ తరుపున చైర్మెన్ అభ్యర్థి తుగూట్ల.గీత కుమారికి వేసి వేయించి గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. పులివెందుల మున్సిపాలిటీలో మొత్తం 40 వార్డులు తెదేపా అభ్యర్థుల కే ఓటు వేయాలని కోరారు ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీల ప్రచారంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది.

లింగదహాల్ ఎంపీటీసీ బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జి. విరూపాక్షి



బొమ్మనహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): బొమ్మనహాల్ మండల పరిధిలోని లింగదహాల్ గ్రామ ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా జి. విరూపాక్షి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించి ఎన్నికల బరిలో నిలిచారు. ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ఆయన నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. ఈ సందర్భంగా జి. విరూపాక్షి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమని వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని జి. విరూపాక్షికి మద్దతు తెలిపారు. వైఎస్ఆర్సిపి మాజీ వైస్ ఎంపీపీ కే రమేష్ పాల్గొన్నారు

లింగదహాల్ ఎంపీటీసీ బరిలో టీడీపీ అభ్యర్థి జి. తిప్పేస్వామి



బొమ్మనహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): బొమ్మనహాల్ మండల పరిధిలోని లింగదహాల్ గ్రామ ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జి. తిప్పేస్వామి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించి పోటీకి సిద్ధమయ్యారు. టీడీపీ అభ్యర్థిగా తిప్పేస్వామి నామినేషన్ వేయడంతో లింగదహాల్‌లో ఎన్నికల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని తిప్పేస్వామికి మద్దతు తెలిపారు.

ఇరగంపల్లి ఎంపీటీసీకి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా సాకే లక్ష్మీదేవి నామినేషన్ దాఖలు

శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాల నామినేషన్ కేంద్రంలో పత్రాల సమర్పణ

అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు



పుట్టపర్తి, అక్టోబర్ 22 (సీమవార్త బ్యూరో) : కొత్తచెరువు మండలం ఇరగంపల్లి ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా సాకే లక్ష్మీదేవి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, ఎంపీపీల నామినేషన్ కేంద్రంలో ఆమె తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కొత్తచెరువు గ్రామానికి చెందిన సాకే లక్ష్మీదేవి ఆమె ఎస్సీ – మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు. ఎంపీటీసీగా పోటీ చేసేందుకు తనకు టికెట్ కేటాయించి అవకాశం కల్పించిన పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, మండల, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థి సాకే లక్ష్మీదేవి భర్త ఆంజనేయులు మాట్లాడుతూ తాను గెలిస్తే ఇరగంపల్లి ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్సీపీ పని చేస్తుందని, ప్రజల ఆశీస్సులతో తన గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు.

రోళ్ళ మండల జడ్పిటిసి గా బి శ్రావణి



మడకశిర అక్టోబర్ 22 సీమ వార్త నియోజకవర్గం రొల్ల మండల తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి జడ్పిటిసి అభ్యర్థిగా బి శ్రావణి ఏకగ్రీవంగా అధిష్టానం ఎన్నిక చేయడం జరిగింది. అందుకు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం ఎమ్మెస్సీ చదువుతున్న బి శ్రావణి కి జడ్పిటిసి టికెట్ కేటాయించడంతో యువతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలుస్తోంది.

బొమ్మనహాల్‌లో దోమల బెడద.. ప్రజలు అవస్థలు

బొమ్మనహాల్, అక్టోబర్ 22 (సీమవార్త): బొమ్మనహాల్ మండల కేంద్రంలో దోమల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమలు విపరీతంగా ఉండటంతో ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దోమల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, చికున్‌గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలోని వీధుల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయడంతో పాటు, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తక్షణమే స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు


జోరు అందుకున్న నామినేషన్ల పర్వము.....

లిలిలిఓకే రోజు 43నామినేషన్లు దాఖలు చేసిన యంపీ టీ సీ అభ్యర్థులు.....



రొద్దం అక్టోబర్ 22(సీమ వార్త) మండల కేంద్రంలో యంపీ టీ సీ అభ్యర్థుల నామినేషన్ల పర్వము గురువారం జోరుగా ప్రశాంతంగా సాగింది. ఓకే రోజు 43నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల రిటర్నింగ్ అధికారి తెలిపారు. అందులో భాగంగా టీ డీ పీ 14, వైసీపీ 25, బీజేపీ 1,స్వాతంత్ర అభ్యర్థలు ముగ్గురు నామినేషన్లు దాఖ లు చేసినట్లు ఆయన తెలిపారు. నామినేషన్లు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు.

పరిషత్ బరి కి మేమంతా రెడీ.

















....భారీ పోలీసు బందోబస్తు నడుమ రెండవ రోజు నామినేషన్ లు

---67 నామినేషన్ లు దాఖలు చేసిన పార్టీలు.

.. టిడిపి 32, వైసీపీ 31, జనసేన 03, బిజెపి 01 అభ్యర్థుల నామినేషన్లు.

గోరంట్ల, అక్టోబర్ 22 సీమ వార్త. ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు రెండవ రోజు గురువారం భారీ పోలీసు బందోబస్తు నడుమ నామినేషన్ల కార్యక్రమం నిర్వహించారు,ఉదయం నుండి రాత్రి వరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ జరిగింది, బుధవారం ఆఖరి సమయంలో జరిగిన నామినేషన్ దరఖాస్తు చించివేత సందర్భంగా రెండవ రోజు ఇలాంటి సంఘటనలు జరగరాదని సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలోగట్టి బందోబస్తు ఏర్పాటు నిర్వహించారు,

ఈ సందర్భంగా మొదటి రోజు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కాగా,రెండవ రోజు గురువారం తెలుగుదేశం పార్టీ 32, వైసీపీ 30, బీజేపీ 01, జనసేన పార్టీ 03 నామినేషన్లు దాఖలు చేశారు, అయితే 4-50 నిమిషాలకు ఇంకా 25 మంది అభ్యర్థులు నామినేషన్ల దాఖలు కోసం క్యూలైన్లో ఉండడంతో ఎంపీడీవో కమలా బాయి టోకన్ లు పంపిణీ చేశారు,దీంతో రాత్రి వరకు నామినేషన్ లో దాఖలు ప్రక్రియ జరిగింది,అయితే వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ రావడంతో తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు ఉండడాన్ని చూసి ఎలాంటి సంఘటన జరగరాదని, సీఐ బోయ శేఖర్ అధ్వర్యం లో పోలీసులు ప్రధాన రహదారి వద్ద ఇరువర్గాలను పంపించి వేశారు, దీంతో ఇలాంటి సంఘటనలు జరగకుండా రెండవ రోజు నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగింది. ఇందులో తెలుగుదేశం పార్టీ తరపున 32 నామినేషన్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 31 నామినేషన్, భారతీయ జనతా పార్టీ తరపున ఒక నామినేషన్, జనసేన తరపున మూడు నామినేషన్లు దాఖలయ్యాయి.

లేపాక్షి జడ్పిటిసి అభ్యర్థిగా బరి లో...మల్లన్న చంద్రకళ..

....నామినేషన్ హాజరైన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర.



హిందూపురం అక్టోబర్ 22 సీమ వార్త స్థానిక ఎన్నికల్లో భాగంగా లేపాక్షి మండల జడ్పిటిసి అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ గారి ఆశీస్సులతో గురువారం మధ్యాహ్నం శ్రీ సత్యసాయి పుట్టపర్తి లోని కలెక్టర్ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సహాయ సహకారాలతో లేపాక్షి కి చెందిన టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ భార్య మల్లన్న గారి చంద్రకళ తన అభ్యర్థత్వానికి నామినేషన్ దాఖలు చేశారు. ఉదయాన్నే లేపాక్షి నుండి టిడిపి కార్యకర్తలు నాయకుల సంవత్సరంలో బయలుదేరిన అభ్యర్థి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారి వ్యక్తిగత సహాయకులు డాక్టర్ సురేంద్రబాబు గారి సహాయ సహకారాలతో ముందుకెళ్లారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

జిల్లా పరిషత్ లో... ఉదయించిన "రవి" కిరణం.

జడ్పీటీసి అభ్యర్థి గా రవి మోహన్ భార్య సుజాత ను ఎంపిక చేసిన అధిష్టానం.





గోరంట్ల అక్టోబర్ 22 సీమ వార్త. వీఆర్ ఎస్ కాల్ ధ్వారా ప్రజాభిప్రాయం సేకరణ తో పాటు గోరంట్ల మండలం పార్టీ సీనియర్ నాయకుల అభిప్రాయం ఏకం అవడంతో ఎట్టకేలకు ఉత్కంఠత మధ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌని వారి పల్లి సింగిల్ బిందు అధ్యక్షులు రవి మోహన్ భార్య సుజాత ను గోరంట్ల మండల జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయించి జిల్లా పరిషత్ లో రవి మోహన్ కుటుంబానికి స్థానం కల్పించినట్లు అయింది. రవి మోహన్ కుటుంబం తన తండ్రి దగ్గర నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీకి అండదండలుగా ఉంటూ గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని పార్టీకి అండగా పిలిచిన నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం గోరంట్ల మండల జడ్పిటిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సుజాత ను ప్రకటించడం జరిగింది. దీంతో గురువారం సాయంత్రం జడ్పిటిసి అభ్యర్థి సుజాత జిల్లా కేంద్రంలో నామినేషన్ సైతం వేయడం జరిగింది. రవి మోహన్ కుటుంబం వడ్డెర సామాజిక వర్గం కావడంతో వారికి ప్రాధాన్యతనిస్తూ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

కోహెడ : కోహెడ మండలం, ధర్మసాగర్‌పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం:బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం:మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

కూటమి ఐక్యతే మన బలం..!!

-మొదటిపేజీ తరువాయి

వివరించాలని సూచించారు. 2024 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు, వాటి అమలు కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి వార్డులోని ప్రజలకు చేరవేయడం అభ్యర్థుల బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.ఐదు రోజులు కష్టపడండి.. ఐదేళ్లు ప్రజలకు సేవ చేయండి ఎన్నికలకు కేవలం ఐదు రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులంతా పరస్పర సమన్వయంతో పనిచేయాలని,వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా కూటమి ఐక్యతను చాటాలని స్పష్టం చేశారు.ఐదు రోజులు నిబద్ధతతో కష్టపడితే రాబోయే ఐదేళ్లు ప్రజలకు సేవ చేసే అవకాశం కోసం మన కృషిని ప్రజల ముందుంచినవారమవుతాం. పదవులు బాధ్యతలు మాత్రమే.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే అసలైన విజయం అని పేర్కొన్నారు,ప్రతి సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం,ప్రతి వార్డుకు అభివృద్ధి లక్ష్యం పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు రిజర్వేషన్లకు అనుగుణంగా వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి అభ్యర్థి తన వార్డులోని ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారానికి కృషి చేస్తాననే నమ్మకాన్ని కల్పించాలని సూచించారు.ప్రజల వద్దకు వెళ్లినప్పుడు అహంకారానికి తావులేకుండా, ప్రేమతో.. ఆప్యాయతతో. మంచి మాటతో వారి మనసులను గెలుచుకోవాలని తెలిపారు. విమర్శలకు బదులుగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజాసేవ అంశాలనే ప్రధానంగా తీసుకుని ప్రచారం నిర్వహించాలని సూచించారు చైర్‌పర్సన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులందరికీ పిలుపు గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ గారితో పాటు ప్రతి వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తమ తమ ప్రాంతాల్లో ప్రజలను కలిసి, కూటమి విధానాలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రజలకు అందుబాటులో



ఉండే విధానాన్ని వివరించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు సూచించారు,కూటమి అభ్యర్థుల మధ్య సమన్వయం,నాయకులు, కార్యకర్తల సమష్టి కృషి ప్రజల సమస్యల పట్ల నిబద్ధత ఇవే ఎన్నికల ప్రచారంలో కీలక అంశాలని పేర్కొన్నారు, ప్రజల విశ్వాసమే ప్రజాసేవకు పునాది,గుంతకల్లు మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రతి వార్డులో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా అభ్యర్థులందరూ బాధ్యతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు,ప్రజల మధ్య ఉండాలి,ప్రజల మాట వినాలి.ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. కూటమి ఐక్యతను కాపాడుతూ ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగాలి అని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు, చైర్‌పర్సన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

వై నాట్ వన్స్ మోర్ తో... క్లీన్ స్వీప్ చేద్దాం..!!

సోమందేపల్లి, అక్టోబర్ 22 సీమ వార్త

స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లీన్ స్వీప్ చేస్తుందని ఎంపీటీసీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీడీపీ నాయకులు చంద్ర, సిద్ధలింగప్ప, సీసీ హరి, వడ్డే సూరి, కన్వీనర్ వెంకటేష్, బీజేపీ యువనాయకులు పార్థసారథి రెడ్డి, నాయకులు నిమ్మకాయల ప్రసాద్, అంజినప్ప, తిమ్మారెడ్డి, పల్లె భాస్కర్, సురేష్, గిరీష్, బండారు నాగప్ప, సోము, జనసేన మండల కన్వీనర్ జబీవుల్లా, నాగరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం అని కొనియాడారు. అభివృద్ధి అంటే ఏమో తెలియని గొడ్డలి పార్టీ అని విమర్శించారు. 14 ఎంపీటీసీ, ఒక్క జడ్పీటీసీ అత్యధిక మెజార్టీతో గెలుపునకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

-- ప్రపంచం అంత భారతదేశం వైపు చూసేలా చేసింది మోడీ : ప్రపంచం అంత భారతదేశం వైపు చూసేలా భారత ప్రధాని నరేంద్ర మోడీ చేశారని బీజేపీ యువ నాయకులు పార్థసారథి రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా పార్థ మాట్లాడుతూ అభివృద్ధి అంటే చేసి చూపింది కూటమి ప్రభుత్వం అని అన్నారు. మా జిల్లా నాయకులు జీఎం శేఖర్ ఆదేశాలతో కూటమి నాయకులతో కలిసి పని చేస్తామణి తెలిపారు. కూటమి ప్రభుత్తం తరుపున స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

-- చేనేతలను గుర్తించిన పార్టీ టీడీపీ :: సీసీ హరి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి చేనేతలను అన్ని విధాలుగా అందుకుందని టీడీపీ నాయకులు సీసీ హరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులకు అవకాశం ఇచ్చింది కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పని చేస్తాం భారీ మెజారిటీ తో 14 ఎంపీటీసీ, జడ్పీటీసీ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ విముక్తి కోసం

ఈటెల యాక్షన్ ప్లాన్... 27 నుంచి పాదయాత్ర

హైదరాబాద్ : జవహర్‌నగర్ డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర చేపట్టనున్నారు. ఈనెల 23న డంపింగ్ యార్డు బాధితులతో.. 25న మేధావులు, పర్యావరణ వేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న దుర్వాసన, గాలి-నీటి కాలుష్యం, చెత్త నిల్వలు, మిథేన్ ఉద్గారాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ చెత్త నిర్వహణ కేంద్రాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజారోగ్య భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలన్న డిమాండ్ ఈ పాదయాత్రతో మరింత బలపడే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసేందుకు బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రెడీ అయ్యారు. ఏళ్ల తరబడి దుర్వాసన, కాలుష్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు మద్దతుగా ఈ నెల 27వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. డంపింగ్ యార్డును అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌తో ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ ఈటల రాజేందర్ అడుగులు వేస్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై కార్యాచరణ రూపొందించేందుకు ఈటల రాజేందర్ ముందుగా బాధితులతో సమావేశం కానున్నారు.ఈ నెల 23వ తేదీన స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను ఈటల తెలుసుకోనున్నారు. ఆ తర్వాత ఈ నెల 25వ తేదీన డంపింగ్ యార్డు ప్రాంతంలోనే మేధావులు, పర్యావరణవేత్తలు, బాధితులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న మిథేన్ వాయువు, పరిసర ప్రాంతాల్లో కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. స్థానికుల అభిప్రాయాలు, నిపుణుల సూచనల ఆధారంగా పాదయాత్ర రూట్ మ్యాప్, ఇతర వివరాలను



ప్రకటించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య కొత్తదేమీ కాదు. హైదరాబాద్ నగరంలో రోజూ ఉత్పత్తి అయ్యే చెత్తలో గణనీయమైన భాగాన్ని ఇక్కడికి తరలిస్తున్నారు. చెత్త నిల్వలు పెరిగిపోవడం, వ్యర్థాల నిర్వహణ, దుర్వాసన, గాలి-నీటి కాలుష్యంపై చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు ప్రభావం జవహర్‌నగర్‌కే పరిమితం కాకుండా దమ్మాయిగూడ, నాగారం వంటి పరిసర ప్రాంతాలపైనా పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యర్థాల నుంచి వెలువడే కలుషిత ద్రవాలు, భూగర్భ జలాల నాణ్యతపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దుర్వాసన కారణంగా రోజువారీ జీవనం ఇబ్బందిగా మారుతోందని, కాలుష్య సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌ను ఈటల రాజేందర్ తన పాదయాత్ర ప్రధాన అంశంగా తీసుకున్నారు. అయితే తరలింపు సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నాయ ప్రాంతం ఎంపిక, చెత్త నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాల్సి ఉంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు చర్చలోకి రావడానికి మరో ప్రధాన కారణం అక్కడి నుంచి వెలువడుతున్న మిథేన్ వాయు ఉద్గారాలపై వచ్చిన పరిశోధన నివేదికలుగా పేర్కొంటున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ (యూసీఎల్ఏ)కు సంబంధించిన 'స్టాప్ మిథేన్ ప్రాజెక్ట్' పరిశోధనలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి అధిక మోతాదులో మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేసినట్లు ప్రచురిత కథనాలు వెల్లడించాయి.

ఆ నివేదికకు సంబంధించిన వివరాల ప్రకారం.. ఇక్కడ గంటకు సుమారు 5.9 టన్నుల మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలించిన డంపింగ్ యార్డుల్లో జవహర్‌నగర్ నాలుగో స్థానంలో ఉన్నట్లు కూడా ఆ కథనాలు పేర్కొన్నాయి. మిథేన్ ఒక శక్తిమంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. వాతావరణ మార్పులను వేగవంతం చేయడంలో దీనికి కీలక పాత్ర ఉంది. చెత్త కుళ్లిపోయే సమయంలో వెలువడే మిథేన్‌ను సమర్థంగా సేకరించడం, నియంత్రించడం, వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన చర్యలుగా ఉన్నాయి. డంపింగ్ యార్డు నుంచి వెలువడే వాయువులపై నిరంతర పర్యవేక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే కాలుష్య నివేదికలు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు విస్తీర్ణం సుమారు 393.54 ఎకరాలుగా.. ఇక్కడ 1994 నుంచి చెత్తను డంప్ చేస్తున్నట్లు అందిన వివరాలు సూచిస్తున్నాయి. ప్రారంభంలో రోజుకు 2,500 నుంచి 3 వేల టన్నుల చెత్త వచ్చేదని.. ప్రస్తుతం ఆ పరిమాణం 8 వేల నుంచి 10 వేల టన్నుల వరకు చేరినట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. ఇక్కడ సుమారు 1.4 కోట్ల టన్నుల పాత చెత్త పేరుకుపోయినట్లు కూడా ప్రచురిత కథనాల్లో ప్రస్తావించారు. చెత్త నిల్వల ఎత్తు సముద్ర మట్టానికి 614 మీటర్లకు చేరిందని.. ఇది గోల్కొండ కోట ఎత్తును మించిందని ఆ కథనాలు పేర్కొన్నాయి.